ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం

సంక్షిప్తి

ప్రజా సేవలు - ఆంధ్ర ప్రదేశ్ సచివాలయ సేవలు – శ్రీ వై.వి.ఎస్. ప్రసాద్, ప్రభుత్వ ఉపకార్యదర్శి, హోం శాఖ - ప్రభుత్వ ఉపకార్యదర్శి క్యాటిగిరిలో జూనియర్ తో సమానముగా 2014-15 సంవత్సరం ప్యానెల్ లో నోషనల్ పదోన్నతి - ఉత్తర్వులు – జారీ.

సాధారణ పరిపాలన (ఎస్.సి- ఎఫ్) శాఖ

జీ.ఓ. ఆర్ టి సంఖ్య: 1936 తేదీ: 04.09.2018

క్రింది వాటినిపరిశీలించండి:-

1. జీ.ఓ. ఆర్ టి సంఖ్య. 1556, సాధారణ పరిపాలన (ఎస్.సి- ఎఫ్) శాఖ, తేదీ: 13.04.2011.
2. జీ.ఓ. ఆర్ టి సంఖ్య. 2928, సాధారణ పరిపాలన (ఎస్.సి- ఎఫ్) శాఖ, తేదీ: 24.09.2015.
3. జీ.ఓ. ఆర్ టి సంఖ్య. 1918, సాధారణ పరిపాలన (ఎస్.సి- ఎఫ్) శాఖ, తేదీ: 30.08.2017.
4. శ్రీ వై.వి.ఎస్. ప్రసాద్, ప్రభుత్వ ఉపకార్యదర్శి, హోం శాఖ, విజ్ఞాపన, తేది నిల్.
5. జీ.ఓ. ఆర్ టి సంఖ్య.308, సాధారణ పరిపాలన (ఎస్.సి- ఎఫ్) శాఖ, తేదీ: 09.02.2018.
6. ప్రభుత్వ తాకీదు సంఖ్య 16/ ఎస్.సి- ఎఫ్/ఏ3/2018, తేది 06–06–2018.
7. శ్రీ కె. రామమోహనన్ రావు, ప్రభుత్వ ఉపకార్యదర్శి, రోడ్లు, భవనాలు శాఖ మరియు (2) ఇతరులు విజ్ఞాపనలు తేది 21 -06 – 2018.

-0-

ఉత్తర్వు:

పైన సూచిక 1 లో, శ్రీ వై.వి.ఎస్. ప్రసాద్ విభాగాధికారిగా రెవిన్యూ శాఖలో పనిచేయు చుండగా, ప్రభుత్వ సహాయ కార్యదర్శిగా పదోన్నతి మీద ఆరోగ్య, వైద్య మరియు కుటుంబ సంక్షేమ శాఖలో నియమించడం జరిగింది. తరువాత అతను డెప్యూటేషన్ మీద డిప్యూటీ కమీషనర్ గా జి.హెచ్.ఎం.సి. హైద్రాబాదుకి తేది 01.11.2011 నుండి వెళ్ళడం జరిగింది మరియు తిరిగి ఎ.పి. సచివాలయంనకు తేది 02.05.2013 న రావడం జరిగింది.

2. పైన సూచిక 2 లో, 2014 -15 సంవత్సరపు ప్యానెల్ సమయములో, ప్రభుత్వ సహాయ కార్యదర్శి క్యాటిగిరిలో శ్రీ వై.వి.ఎస్. ప్రసాద్ కి వెంటనే జూనియర్ ఐన శ్రీ కె. రామమోహన రావు ప్రభుత్వ ఉపకార్యదర్శిగా పదోన్నతి పొందారు. ఎ.పి. సచివాలయము సర్వీస్ నియమాలలో, నియమం 6 లో నిర్దేశించిన ప్రకారం, శ్రీ వై.వి.ఎస్. ప్రసాద్ ప్రభుత్వ సహాయ కార్యదర్శి క్యాటిగిరిలో నియమిత కాల పరిమితి (3) సంవత్సరములు పూర్తి చేయనందున, శాఖా పదోన్నతి కమిటీ అతను పేరును ప్యానెల్ సంవత్సరం 2014-15 మరియు 2015-16 లలో చేర్చడం కొరకు పరిగణించలేదు. తరువాత 2016-17 ప్యానెల్ సంవత్సరం సమయములో, జీ.ఓ. ఆర్ టి సంఖ్య. 1918, సాధారణ పరిపాలన (ఎస్.సి- ఎఫ్) శాఖ, తేదీ: 30.08.2017 ద్వారా ప్రభుత్వ సహాయ కార్యదర్శి క్యాటిగిరిలో సాధారణ సీనియారిటీ ప్రకారం శ్రీ వై.వి.ఎస్. ప్రసాద్ గారు ప్రభుత్వ ఉపకార్యదర్శిగా పదోన్నతి పొందారు.

(త్రిప్పిచూడుము)

3. పైన సూచిక 4 లో, శ్రీ వై.వి.ఎస్. ప్రసాద్, ప్రభుత్వ ఉపకార్యదర్శి, హోం శాఖ వారు తన పేరును ప్రభుత్వ ఉపకార్యదర్శి సీనియారిటీ జాబితాలో శ్రీ కె. వీరంజనేయులు, పురపాలక పరిపాలన మరియు పట్టణ

అభివృద్ధి శాఖ వారి పేరు క్రింద మరియు శ్రీ కె. రామమోహన రావు, రోడ్లు, భవనాలు శాఖ వారి పేరు పైన పునరావృత్త ప్రభావంతో తేది 24.09.2015 నుండి చేరుస్తూ, ప్రభుత్వ ఉపకార్యదర్శి పదవికి నోషనల్ పదోన్నతి ని, శ్రీ కె. రామమోహన రావు ఉపకార్యదర్శి గా పదోన్నతి పొందిన తేదీ నుండి, తగు నియమం ను సడలిస్తూ, ప్రభుత్వ ఉపకార్యదర్శి గా పదోన్నతి పొందిన శ్రీ కె. ఈశ్వరయ్య గారి విషయంలో చేసిన విధంగా ఉత్తర్వులు జారీ చేయగలరు అని విజ్ఞాపన పత్రంను సమర్పించాడు.

4. శ్రీ వై.వి.ఎస్. ప్రసాద్, ప్రభుత్వ ఉపకార్యదర్శి, హోం శాఖ వారి విజ్ఞప్తి ని పరిశీలించి, పైన సూచిక 5 లో ఎ.పి. సచివాలయము సర్వీస్ నియమాలు 1998, నియమం 6 ను అంటే సహాయ కార్యదర్శి క్యాటిగిరిలో నియమిత కాల పరిమితి (3) సంవత్సరములు పూర్తి చేయాలనే నియమం ను, వై.వి.ఎస్. ప్రసాద్, ప్రభుత్వ ఉపకార్యదర్శి నకు మద్దతుగా సడలిస్తూ ఆ క్రమంలో అతని పేరును ప్రభుత్వ సహాయ కార్యదర్శి యొక్క ప్యానెల్ 2014-15 సంవత్సరము లో చేర్చుటకు మరియు ప్రభుత్వ ఉపకార్యదర్శి క్యాటిగిరిలో నోషనల్ పదోన్నతి కల్పించడానికి పరిగణనలోకి తీసుకొనుటకు ఉతర్వులు జారిచేయబడినవి.

5. పైన పేర్కొన్న సడలింపు ఆదేశాలను దృష్టిలో ఉంచుకొని, ప్రభుత్వ సహాయ కార్యదర్శి యొక్క ప్యానెల్ ను డిప్యూటీ కార్యదర్శి పదవి పదోన్నతికి ప్యానెల్ సంవత్సరం 2014-15 కొరకు తగినట్లుగా సమీక్షిస్తూ, శ్రీ వై.వి.ఎస్. ప్రసాద్, ప్రభుత్వ ఉపకార్యదర్శి పేరును, ప్రభుత్వ ఉపకార్యదర్శి నోషనల్ సీనియారిటీలో వరుస సంఖ్య 3(ఎ) లో చేరుస్తూ అంటే శ్రీ కె. వీరంజనేయులు (వరుస సంఖ్య 3) , పురపాలక పరిపాలన మరియు పట్టణ అభివృద్ధి పేరు క్రింద మరియు శ్రీ కె. రామమోహన రావు (వరుస సంఖ్య 4), రోడ్లు, భవనాలు శాఖ, పేరు పైన ఉండేటట్లు మరియు చివర వ్యక్తిగా వరుస సంఖ్య 8 లో చేర్చిన శ్రీ కె. ఈశ్వరయ్య పేరును అదే ప్యానెల్ నుండి జీ.ఓ. ఎం.ఎస్. సంఖ్య.62, సాధారణ పరిపాలన శాఖ, తేదీ: 08. 02.1989 లో జారీ చేసిన ఉత్తర్వులు పరంగా తొలిగించడానికి ప్రతిపాదించడమైంది. ఈ శాఖ యొక్క ప్రతిపాదనను సమీక్ష స్క్రీనింగ్ కమిటీ అంగీకరించింది.

6. తదనుగుణంగా, ఎ.పి. స్టేట్ మరియు సబ్ ఆర్డినేట్ సర్వీస్ రూల్స్, 1996 లో రూల్ 25 ప్రకారం, ప్యానెల్ సంవత్సరం 2014-15 జాబితాలో ఉన్న ప్రభుత్వ సహాయ కార్యదర్శులు డిప్యూటీ కార్యదర్శి పదవి పదోన్నతికి అర్హులైన వారిని, విజ్ఞాపనలు ఏవైనా ఉంటే తాకీదు అందిన తేదీ నుండి (15) రోజుల లోపు, పైన ప్రతిపాదించిన విషయంలో వారి అభ్యంతరాలను కోరడమైనది.

7. పైన సూచిక 7 లో, శ్రీ కె. రామమోహన్ రావు, ప్రభుత్వ ఉప కార్యదర్శి, రోడ్లు మరియు భవనాలు శాఖ మరియు (2) ఇతరులు వారి అభ్యంతరాలను సమర్పించారు. శ్రీ వై.వి.ఎస్. ప్రసాద్ ప్రభుత్వ సహాయ కార్యదర్శిగా తేది 13.04.2011 న, పదోన్నతి పొందారు మరియు డిప్యూటీ కమీషనర్ పదవికి డెప్యుటేషన్ మీద జి.హెచ్.ఎం.సి కి వెళ్ళారు. 01.11.2011 నుంచి 01.05.2013 వరకు పనిచేశారు. నిబంధనల ప్రకారం, 2014-2015 ప్యానల్ సంవత్సరానికి, ప్రభుత్వ ఉప కార్యదర్శి పదవికి పదోన్నతి కోసం 3 సంవత్సరాల కనీస సేవను పూర్తి చేయలేదు, జీ.ఓ. ఆర్ టి సంఖ్య.308, సాధారణ పరిపాలన (ఎస్.సి- ఎఫ్) శాఖ, తేదీ: 09.02.2018 విభాగం లో జారీ చేసిన ఆదేశాలు ఆ ప్రక్రియకు వ్యతిరేకం. కావున ఉత్తర్వులు

(త్రిప్పిచూడుము)

ఉపసంహరించుకోవాలి, కేసు పునఃపరిశీలించాలని వారు కోరారు మరియు ప్రభుత్వ సహాయ కార్యదర్శి వర్గంలోని అధికారి యొక్క డిప్యూటేషన్ వ్యవధిని ప్రభుత్వ ఉప కార్యదర్శి పదోన్నతికి 2014-2015 ప్యానల్ సంవత్సరానికి లెక్కించకూడదని వారు కోరారు. ఈ అభ్యంతరాలు పరిశీలించబడ్డాయి మరియు శ్రీ వై.వి.ఎస్.

ప్రసాద్ కు సబ్ జూనియర్ అయిన శ్రీ కె. ఈశ్వరయ్య ను , అప్పటి ప్రభుత్వ సహాయ కార్యదర్శి, ప్రభుత్వ ఉప కార్యదర్శి పదవికి పదోన్నతి కల్పించారు. అందువల్ల, అభ్యంతరాలు తిరష్కరించడమైనది.

8. సమీక్ష స్క్రీనింగ్ కమిటీ సిఫారసును పరిగణనలోకి తీసుకుంటూ, ఎటువంటి చెల్లుబాటు అయ్యే అభ్యంతరాలు లేవు కావున, ఎ.పి. స్టేట్ మరియు సబ్ ఆర్డినేట్ సర్వీస్ రూల్స్, 1996, (నియమిత సీనియారిటీకి సంబంధించి) నియమం 33 (ఎ) ను సడలిస్తూ, శ్రీ వై.వి.ఎస్. ప్రసాద్, ప్రభుత్వ ఉప కార్యదర్శి వారికి, ఉప కార్యదర్శి క్యాటిగిరిలో 24-09-2015 నుండి నోషనల్ పదోన్నతి మరియు సీనియారిటీని జి.ఓ. ఆర్ టి సంఖ్య. 2928, సాధారణ పరిపాలన (ఎస్.సి- ఎఫ్) శాఖ, తేదీ: 24.09.2015 ద్వారా ప్రభుత్వ ఉప కార్యదర్శిగా పదోన్నతి పొందిన తన జూనియర్ శ్రీ కె. రామమోహన్ రావు, తో సమానంగా ఇస్తూ, మరియు ప్యానెల్ సంవత్సరం 2014-15 లో చివర వ్యక్తిగా వరుస సంఖ్య 8 లో చేర్చిన శ్రీ కె. ఈశ్వరయ్య పేరును ఆ ప్యానెల్ నుండి జి.ఓ. ఎం.ఎస్. సంఖ్య.62, సాధారణ పరిపాలన శాఖ, తేదీ: 08. 02.1989 లో జారీ చేసిన ఉత్తర్వుల ప్రకారం తొలిగిస్తూ ఉతర్వులు జారీచేయడమైనది.

9. పైన పేర్కొన్న ప్రమోషన్ తాత్కాలిక ప్రాతిపదికపై మరియు ట్రిబ్యునల్ / కోర్టుల ముందు పెండింగ్ లో ఉన్న OAs / WPs / WAs / etc యొక్క ఫలితానికి లోబడి ఉంటుంది.

10. ఆంతరంగిక (కా.ని) శాఖ ఈ విషయంలో అవసరమైన చర్య తీసుకోవాలి.

(ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర గవర్నర్ గారి ఉత్తర్వుల మేరకు వారి పేరు మీదుగా జారీ చేయడమైనది)

దినేష్ కుమార్

ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి

టు

శ్రీ వై.వి.ఎస్.ప్రసాద్, ప్రభుత్వ ఉప కార్యదర్శి, ఆంతరంగిక శాఖ.

ఆంతరంగిక (కా.ని) శాఖ

సాధారణ పరిపాలన (ఎస్.సి- డి.) శాఖ

చెల్లింపులు మరియు ఖాతాలు అధికారి, ఇబ్రహీంపట్నం విజయవాడ.

సహాయ చెల్లింపులు మరియు ఖాతాలు అధికారి, సచివాలయము వెలగపూడి.

ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి వ్యక్తిగత సిబ్బంది

ప్రభుత్వ కార్యదర్శి (రాజకీయ) వ్యక్తిగత సిబ్బంది

నకలు క్రిందివారికి:

శ్రీ కె. రామమోహన్ రావు, ప్రభుత్వ ఉప కార్యదర్శి, రోడ్లు మరియు భవనాలు శాఖ

శ్రీ వై.వెంకటపతి రావు, ప్రభుత్వ ఉప కార్యదర్శి, ఉన్నత విద్య శాఖ

శ్రీమతి. ఎన్. రమణమ్మ, ప్రభుత్వ ఉప కార్యదర్శి, వ్యవసాయ మరియు సహకార శాఖ

ఎస్.ఎఫ్./ఎస్. సి.

//ఉత్తర్వుల మేరకు జారీ చేయడమైనది//

విభాగాధికారి (ఎస్.సి).